ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024 5

పార్వతీపురం మన్యం

డిప్యూటీ సిఎంను కలిసిన డిడి

ప్రజాశక్తి - సాలూరు

డిప్యూటీ సిఎం రాజన్నదొరను గురువారం గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగధరావు కలిశారు. బుధవారం డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రుక్మాంగధరావు రాజన్నదొరను మర్యాదపూర్వకంగా ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎవరి బెదిరింపులకు లొంగకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.

రాజన్నదొరకు బొకెను అందజేస్తున్న డిడి

హామీలు అమలయ్యే వరకూ పోరాటం

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి

24వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - పాచిపెంట

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలివ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంత వరకూ పోరాటం ఆగదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి అన్నారు. అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన పాచిపెంటలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా జీతాలు పెంచుతామన ముఖ్యమంత్రి హామీ అమలు చేయాలని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, నూతన జాతీయ విద్యా విధానం 2021 రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.ఇందిర, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నాయకులు బంగారమ్మ, పైడిరాజు, బేగం, సుగుణమ్మ, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

సాలూరు : సమ్మెలోని అంగన్వాడీ కార్యకర్తలను, హెల్పర్లను బెదిరించడం మానుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు పట్టణ నాయకులు బి.రాధ, మండల నాయకురాలు ఎ.నారాయణమ్మ కోరారు. నిరసన శిబిరం వద్ద సిఎం జగన్‌మోహన్ రెడ్డికి దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాధ, నారాయణమ్మ మాట్లాడుతూ ఈనెల 5నుంచి విధుల్లో చేరకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం తగదన్నారు. బెదిరింపులకు భయపడేది లేదని చెప్పారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్యామల వరలక్ష్మి పాల్గొన్నారు.

కురుపాం : అంగన్వాడీల సమ్మెకు యుటిఎఫ్ అండగా ఉంటుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు ఆయన వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీలు సమ్మె ప్రారంభించి 24 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టైనా లేదన్నారు. అంగన్వాడీల సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల జిల్లా అధ్యక్షులు పి.సరళ కుమారి, ప్రాజెక్ట్ కార్యదర్శి జె.సరోజ, సెక్టార్ లీడర్లు కురుపాం, జియ్యమ్మవలస మండలాల అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొమరాడలో వాహనాలను శుభ్రం చేస్తూ నిరసన

సీతంపేట : స్థానిక ఐటిడిఎ ఎదుట 24 రోజులు నిరవధిక సమ్మె సందర్భంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అలాగే ఈనెల 5 నాటికి విధులోకి వెళ్లాని అదేశాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగులు కనీస వేతనాలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి, ఎ.దర్శమి, సిఐటియు మండల కార్యదర్శి ఎం.కాంతారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరం : సమస్యల పరిష్కారం కోరుతూ గత 24రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న సమ్మె గురువారం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మోకాళ్లపై నిలబడి అరకొర వేతనాలతో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి, నాయకులు వి.రామలక్ష్మి, మండల నాయకులు మడక సత్యవతి, పి.యశోద, వంగపండు లక్ష్మి, కె.శైలజ, మరిశర్ల సునీత, పి.సత్యవతి, రెడ్డి రామలక్ష్మి, ఎం.సునీత, పుణ్యవతి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకొండ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అంగన్వాడీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, అవి పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని, ప్రజల మద్దతుతో ఆందోళన తీవ్రతం చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ హిమప్రభ, జిల్లా కోశాధికారి బి.అమరవేణి, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు జి.జెస్సీబాయి, ప్రతినిధులు జి.శారద, ఆర్.భవాని, ఎం.శ్యామల, శ్రీదేవి, సుగుణ, లలిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంరూరల్ : శాంతియుతంగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెపై నిర్బంధాలు విధించి అధికారులు అడ్డుకోవాలని చూస్తే సమ్మెను వివిధ రూపాల్లో మరింత ఉధృతం చేస్తారని సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ అన్నారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు నాయకులు మడ్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనాలు పెంచేంత వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు బి.శాంతి, కె.రాజేశ్వరి, ఎం.గౌరి, బి.సునీత, అధిక సంఖ్యలో వివిధ కేంద్రాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమరాడ : సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినూత్నరీతిలో రోడ్డుపై వెళ్తున్న వాహనాలను తుడుస్తూ అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.సాంబమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బందిని ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని 141 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేయుచున్న సిబ్బంది పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన్న వాలంటీర్‌పై చర్యలు తీసుకోవాలి

సాలూరురూరల్ : మండలంలోని కురుకూటి సచివాలయ పరిధిలో గల గ్రామ వాలంటీర్ లంబయ్య అంగన్వాడీలను కించపర్చేలా అనుచితంగా మాట్లాడుతూ వారు చేస్తున్న ఉద్యమమేటని, వారికి జీతాలే దండగని, సరుకులు అమ్ముకుంటున్నారని, వీరికి చదువు రాదని ఇటువంటి వారికి ప్రభుత్వం ఎందుకు జీతాలు పెంచుతాదని, మీరు చేసే పని ఏమిటని రకరకాల తప్పుడు వార్తలు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ అంగన్వాడీల మనోభావాన్ని దెబ్బతీస్తున్న వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కురుకూటి సచివాలయ కార్యదర్శి లక్ష్మణరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ సెక్టార్ నాయకులు తిరుపతమ్మ, శశి కళ, పుష్ప, సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాసరావు, పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పాచిపెంటను సమ్మెనద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి జ్యోతి

సాలూరులో వాలంటీర్‌పై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీలు

కురుపాంలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న నారా భువనేశ్వరి

బాధిత కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి - భామిని

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును టీవీలో చూసి తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురై అక్టోబర్ 22న చనిపోయిన భామిని మండలం బిల్లుమడకి చెందిన బర్రి విశ్వనాథం (57) కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్వనాథం భార్య బర్రి వనజాక్షి, కుమారుడు శివశంకర్, కూతురు గౌతమి యోగ క్షేమాలను ఆమె అడిగారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని, డిగ్రీ చదువుతున్న కుమారునికి ఉద్యోగ అవకాశం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం విశ్వనాథం భార్య బర్రి వనజాక్షికి రూ.3లక్షలు చెక్కును అందజేశారు. భువనేశ్వరి తమ ఇంటికొచ్చి యోగ క్షేమాలు అడిగి, కుటుంబానికి భరోసా ఇవ్వడం పట్ల బాధిత కుటుంబీకులు భావోద్వేగానికి గురయ్యారు. బిల్లుమడకు వచ్చే క్రమంలో భామినిలో అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె వద్ద భువనేశ్వరికి పువ్వులు, హారతి పట్టి తమ సమస్యలు వివరించారు. అంగన్వాడీ కార్మికులకు టిడిపి అండదండలు ఎల్లవేళలా వుంటాయని, న్యాయమైన హక్కుల కోసం టిడిపి ఎప్పుడు సంఘీభావం తెలుపుతుందని తెలిపారు. భువనేశ్వరి రాకతో బిల్లుమడ ప్రధాన రహదారంతా జనాభాతో కిక్కిరిసిపోయింది. దీంతో ఆమె కారు దిగి రోడ్డుపై నడిచి ప్రజలకు అభివాదం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు, కిడారి శ్రావణ్ కుమార్, మాజీ స్పీకర్ కె.ప్రతిభాభారతి, తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, పాలకొండ నియోజకవర్గాల టిడిపి ఇన్‌ఛార్జులు గుమ్మడి సంధ్యారాణి, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకష్ణ, నియోజక వర్గ టిడిపి పరిశీలకులు కలమట విద్యాసాగర్, జనసేన నియోజక వర్గ సమన్వయ కర్త నిమ్మల నిబ్రం, టిడిపి మండల అధ్యక్షులు బోగాపురపు రవినాయుడు, ప్రధాన కార్యదర్శి మెడిబోయిన జగదీశ్వరరావు, మాజీ ఎంపిపి భూపతి ఆనందరావు, సర్పంచ్ లోపింటి రాజేష్, కోరాడ రాజేష్, సాకేటి రామారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెఎఎస్ విజయవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి గురువారం సమీక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మందులు, పరికరాలు పూర్తి స్థాయిలో సరఫరా జరిగిందన్నారు. అనుభవం కలిగిన స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు ఎక్కువగా వినియోగించుకొనేందుకు దృష్టి సారించాలని సూచించారు. వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చులు రూ.25 లక్షల వరకు పెంచడం జరిగిందని, వీటిపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు వివరాలు గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్ యాప్‌లోను, ఆయుష్మాన్ భారత్ కార్డు వివరాలు అయుష్మాన్ భారత్ యాప్‌లోనూ నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రీసర్వే, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని, ఉపాధి హామీ పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జెసి ఆర్.గోవిందరావు, డిఆర్‌ఒ జె.వెంకటరావు, కెఆర్‌ఆర్‌సి ఎస్డిసి జి.కేశవనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథ రావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఒ. ప్రభాకర రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ్‌కుమార్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు : జెసి

ప్రజాశక్తి - కొమరాడ

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. గురువారం కోటిపాం వద్ద గల వేలంగాణి హర్షిత మోడరన్ మిల్లులో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో ఉన్న స్టాక్ వివరాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు ఏ మేరకు జరిగాయనే వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోలు జరగాలని తెలిపారు. ఇటువంటి ఇబ్బందులు ఉన్నా తక్షణమే అధికారులు దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులున్నా రైతులు అధికారులు దృష్టిలో పెట్టి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో తహాశీల్దార్ భుజంగరావు, సేల్స్ డిటి రామారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ జరగాలి

పేద ప్రజలకు అందించే రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని జెసి గోవిందరావు తెలిపారు. గుమడలో రేషన్ పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండియు వాహనం ద్వారా లబ్ధిదారులకు ఏ వస్తువులు పంపిణీ చేస్తున్నారనిఅడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అవసరమైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

చెరకు తోటలో ఏనుగుల గుంపు

భామిని : మండలం లోని నల్లారాయిగూడ సమీపాన చెరకు పొలాల్లో గత రెండు రోజులుగా నాలుగు ఏనుగుల గుంపు సంచారించడం తో సంబంధిత చెరుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరకు రైతులు కొత్తకోట ఆంజనేయులు, ఖాగేశ్వరరావు, రామారావు, వలురౌతు తవిటయ్య మాట్లాడుతూ క్రషింగ్‌కు తరలించేందుకు సిద్దంగా ఉన్న పంటను ఏనుగులు చెరుకు ధ్వంసం చేస్తే తాము నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి

ఇంజినీరింగ్ అధికారులతో డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో గిరిజన సంక్షేమ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పనులను గుర్తించాలని సూచించారు. అన్ని అనుమతుల మంజూరుతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పనులు గుర్తించి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలన్నారు. పివిటిజి గ్రామాలకు మంజూరైన రోడ్లు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు అప్ లోడ్ చేసి కాంట్రాక్టర్లకు అందేలా చూడాలని కోరారు. ఎన్నికల కోడ్ ఏ క్షణమైనా విడుదలయ్యే అవకాశం ఉందని చెప్పారు. జాప్యం చేయకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాజన్నదొర సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఎంవిఆర్ కష్ణాజీ, పిఆర్ డిఇలు శర్మ,చిన్నం నాయుడు,ఎఇ జి.శంకరరావు, గిరిజన సంక్షేమ డిఇ మణిరాజ్,ఎఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతోనూ: మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతోనూ ఆయన సమీక్షించారు. పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రారంభానికి సిద్ధంగా వున్న పనులు గుర్తించాలని సూచించారు. డిఇ శ్రీరామ్మూర్తి, ఎఇ సూరి నాయుడు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న రాజన్నదొర

వైద్యాధికారుల శిక్షణలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ జగన్నాథరావు

ఇవిఎంలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - సాలూరు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని నియోజకవర్గ ఇఆర్ఒ, ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్ కోరారు. అంతర్జాతీయ వృద్ధ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కొంతమంది వృద్ధ, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఇవిఎంలపై ఓటు హక్కు వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఓటు ఎలా వేయాలో విద్యార్థులకు వివరించారు. ఇవిఎంలపై ఓటు వేసే విధానం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తహాశీల్దార్ బాలమురళీకృష్ణ, ఎలక్షన్ డిటి పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించాలి

వైద్యాధికారుల శిక్షణలో డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - పార్వతీపురం

గర్భిణుల్లో ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి క్షేత్ర స్థాయి నుంచి స్పెషలిస్ట్ స్థాయి వరకు తగు జాగ్రతలు, చికిత్స అందజేసి మాతృ మరణాలు తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ అండ్ ట్రాకింగ్ ప్రోగ్రాం మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ఎన్‌జిఒ సమావేశ భవనంలో ప్రారంభించారు. జిల్లాలోని పిహెచ్‌సి, సిహెచ్‌సి, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల వైద్యులకు, గైనకాలజిస్టులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం మూడు విడతలు గా సోమవారం వరకు నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీలను గుర్తించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫాలో అప్ గురించి క్షుణ్ణంగా తెలియజేయడమే దీని ఉద్దేశమన్నారు. ఆర్మాన్ సంస్థ కు చెందిన శిక్షణా బృందం శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. గర్భిణిల్లో ప్రమాదకర సూచికలను ఏ విధంగా గుర్తించాలి, ఆరోగ్య సమస్యల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా నిర్వహణ ప్రక్రియపై వారు పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించామని తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యం, పరిజ్ఞానం ద్వారా మాతృ మరణాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌బిఎస్‌కె అధికారి డాక్టర్ డి.భాస్కరరావు, డిఐఒ డాక్టర్ నారాయణ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహన రావు, శిక్షణా బృందం డాక్టర్ సౌమ్య, డాక్టర్ ప్రవీణ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. ప్రశాంత్, ఆఫీసు సిబ్బంది యోగీశ్వరరెడ్డి, జయగౌడ్ పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన

ప్రజాశక్తి - సీతంపేట

గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటే సికిల్ సెల్ ఎనిమీయా వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది అందరికీ అవగాహన కల్పించాలని ఐటిడిఎ పిఒ కల్పనకుమారి అన్నారు. గురువారం ఎంఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఒలు విజయపార్వతి, అనురాధ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది శిక్షణలో మాట్లాడుతున్న ఐటిడిఎ కల్పనా కుమారి

డంపింగ్ యార్డు తరలింపుపై తక్షణ చర్యలు

కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

స్థానిక మున్సిపాల్టీ పరిధిలో అతి ప్రధానమైన సమస్యల్లో ఒకటైన రాయగడ రోడ్ శివారులో గల డంపింగ్ యార్డును తక్షణమే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో మున్సిపల్ పాలకపక్ష సభ్యులతో గురువారం కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ సమీపాన డంపింగ్‌యార్డు ఉన్నందున పలు వార్డుల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మూలంగా అక్కడి నుంచి డంపింగ్ యార్డ్‌ను వేరే చోటకు తరలించేందుకు పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. అయినా స్థానికంగా ఉన్న కొన్ని కారణాల రీత్యా సమస్య పరిష్కారం వాయిదా పడుతూ వస్తుందన్నారు. కావున ఈ సమస్యను సాధ్యమైనంత వరకు శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, పట్టణ ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని తప్పక సమస్యకు పరిష్కారం చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమీక్ష చేసి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీస్వరి, ఆర్‌డిఒ కె.హేమలత, కమిషనర్ రామప్పలనాయుడు,, పట్టణ వైసిపి అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న ఆర్‌డిఒ హేమలత

నీ ఓటు నీ భవిష్యత్ : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - సీతానగరం

నీభవిష్యత్‌పై అవగాహన కల్పిస్తూ సీనియర్ ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకొని వారి సూచనలు, సలహాలు పాటించి రానున్న ఎన్నికల్లో అప్రమత్తం కావాలని ఆర్‌డిఒ కె.హేమలత తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, సీనియర్ సిటిజన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్‌వి రమణ, డిటి చిట్టెమ్మ, ఆర్ఐ శ్రీనివాసరావు, విఆర్‌ఒలు, సీనియర్ సిటిజన్స్ ఆర్‌వి పార్థసారథి, ఇజ్జాడ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

దశమంతపురంలో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని దశమంతపురంలో గురువారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులతో పాటు తదితర రకాల రోగులను తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.లలిత, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంటిపేటలో వీక్షిత్ భారత్

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని అంటిపేటలో వీక్షిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. వైద్య సేవలు, గ్యాస్ పథకం, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలు గూర్చి వివరించారు. వీక్షిత్ భారత్ కార్యక్రమంలో కేలండర్లును ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కుమార్ వర్మ, సర్పంచ్ బొంగు తిరుపతిరావు, ఎంపిటిసి తిరుపతిరావు, సెక్రటరీ శశిభూషణరావు, సచివాలయం సిబ్బంది, పలు శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బయోడేటాను అందజేస్తున్న లావణ్య

చంద్రబాబును కలిసిన పువ్వుల లావణ్య

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఆశావాహరాలు పువ్వల లావణ్య విజయవాడ ఎన్టీఆర్ భవన్లో జరుగుతున్న బిసి గర్జన పాల్గొన్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గల అన్ని మండలాల్లో గల అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. కావున కురుపాం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే తప్పకుండా గెలిచి తీరుతానని తెలియజేశానని ఆమె తెలిపారు. దీనికి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రాజకీయ నాయకుడిలా మాట్లాడం సరికాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి - కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్ కెజిబివి టీచర్ల సమ్మెకు సంబంధించి ఎస్‌పిడి చేసిన వ్యాఖ్యలు రాజకీయ నాయకులను మరిపిస్తున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన రావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు తప్ప ఇప్పుడు కొత్తగా కోరిన కోర్కెలు కావని అన్నారు. సమ్మెలో ఉన్న టీచర్లను, ఉద్యోగులను పిలిచి ప్రజాస్వామ్యయుతంగా చర్చించి సమస్యలను పరిష్కరించాలి తప్ప బెదరించడం సరికాదని అన్నారు. అలాగే సమ్మెలో ఉన్న వారిని తొలగిస్తామని చెప్పడం మానవత్వం లేని వారి మాటలని అన్నారు. ఇప్పటికైనా బెదిరింపులు మాని, సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఉపాధ్యాయ సంఘాలన్నింటితో కలిపి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు షర్మిల నాయకత్వం అవసరం ఉందని భావించిన కాంగ్రెస్ అగ్ర నాయకులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ కాంగ్రెస్‌లో చేర్చడం ద్వారా పూర్వవైభవం రావడానికి అవకాశం ఉందని డిసిసి అధ్యక్షులు నిమ్మక సింహాచలం అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరడం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీని ఇంటికి పంపించాలంటే షర్మిల నాయకత్వం అవసరమన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పక విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. సమావేశంలో జిల్లా గిరిజన విభాగ అధ్యక్షులు కె. రాఘవేంద్రరావు, మండల అధ్యక్షులు మూటక లక్ష్మయ్య, నాయకులు సూర్యం పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి - గరుగుబిల్లి

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా శుక్రవారం నుంచి గాలి కుంటువ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభించనున్నామని మండల పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర పశుసంవర్థక శాఖ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. అలాగే గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమని, అదేవిధంగా వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చునన్నారు.

కంపు కొడుతున్న కాలువలు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు గత పది రోజులుగా సమ్మె చేపట్టి విధులకు హాజరు కాకపోవడంతో జిల్లా కేంద్రంలోని 30 వార్డుల్లో ప్రతిరోజు జరగాల్సిన ఇంటింటి చెత్త సేకరణ పాటు పారిశుధ్య నిర్వహణ రెండు మూడు రోజులకు ఒకసారి జరుగుతుండడంతో పలువార్డుల్లో స్థానిక ప్రజలు తమ నివాస గృహాల్లో వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడంతో పలు కాలువలు చెత్త, వ్యర్థాలతో నిండి మురుగునీరు వెళ్లేందుకు అవకాశం లేక తీవ్రదుర్గం వెదజల్లుతోంది. పారిశుధ్య కార్మికుల సమ్మె మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే, రోగాల బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవడం ఖాయమని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ప్రజారోగ్య అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులచే కాలువలను శుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కాలువలో పేరుకుపోయిన చెత్త

డప్పు వాయిద్యాలతో కార్మికుల ప్రదర్శన

పదో రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య, ఇంజనీరింగ్, వాటర్ సెక్షన్, విద్యుత్ కార్మికులు సమ్మె చేపట్టి పది రోజులైనా వీరి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో గురువారం మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సమ్మె శిబిరం నుంచి డప్పు వాయిద్యాలతో వినూత్న రీతిలో ప్రదర్శన చేస్తూ ప్రధాన రహదారి గుండా నినాదాలు ఇస్తూ మున్సిపల్ పరిధిలో ఉన్న 2,3,4 వార్డుల్లో ప్రదర్శన చేసి దేవుని ప్రతిమలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు వినతులిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధాన కార్మికులందర్నీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్ అందరికీ హెల్త్ అలవెన్స్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు బంకురు సూరిబాబు, చీపురుపల్లి సింహాచలం, పడాల గాంధీ, మామిడి శివ, బంగారు రాజేషు, గుంట్రెడ్డి గంగయ్యలు, తాడ్డి వినయ్, వంగపండు అప్పలనాయుడు, మేడిశెట్టి కష్ణ, అరసాడ తాతబాబు, క్రాంతి, ఉమా, నాగవంశం మల్లేసు, బంగారు రవి, నిర్మల, ఇప్పలమ్మ, పాపులమ్మ పడాల సంతు, వెంకన్న, సాయి, రవి, సత్తిరాజు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

సాలూరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె పదోరోజుకు చేరింది. ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన కార్మికులు వినూత్న నిరసన వ్యక్తం చేశారు.

సాలూరులో బిక్షాటన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

పట్టణంలో ప్రధాన రహదారిపై బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు టి.రాముడు, కార్యదర్శి టి.శంకరరావు మాట్లాడుతూ గతంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ లనే అమలు చేయాలని కోరుతూ సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు టి.ఇందు, టి.రవి, పోలరాజు పాల్గొన్నారు.

పాలకొండలో సంకెళ్లలో నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

పాలకొండ: మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణంలో చేతికి సంకెళ్లు వేసుకొని నిరసన ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరున కాలయాపన చేస్తూ ప్రత్యామ్నాయ చర్యలుగా పోటీ కార్మికులు పెట్టి పోలీస్ యంత్రాంగం సహాయంతో పని చేయిస్తామని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని, రానున్న పరిణామాలకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పడాల భాస్కరరావు, చింతల సంజీవి, పడాల వేణు, వై.హరిబాబు, టి.వెంకటరమణ, పి. సూరిబాబు, జి.నారాయణరావు, టి.ఈశ్వర్ కుమారు, పి. సాయి, ఎన్.రామారావు, రామకృష్ణ, సురేష్ తదితరులు నాయకత్వం వహించారు.

సీతంపేటలో భువనేశ్వరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - సీతంపేట

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గంలో భామిని మండలం బిల్లమడ వెళ్తుండగా సీతంపేటలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరికి సీతంపేట టిడిపి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలో గిరిజనులకే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సవర మాలయ్య, లక్ష్మయ్య, మాజీ జెడ్పిటిసి రాజబాబు, మాజీ సర్పంచి బిడ్డక దమయంతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'వైసిపి వెంటే ప్రజలు'

ప్రజాశక్తి - సీతానగరం

ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి ప్రజాప్రతినిధులంతా గతంలో ఆ పార్టీలో ఉండి సొంతగూటికి చేరాని, నాయకులే వెళ్లారు తప్ప ప్రజలు మాత్రం వైసిపిలోనే ఉన్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక విలేకరులతో గురువారం ఎంపిపి బలగ రమణమ్మ, జెడ్పీటీసీ బాబ్జీ, వైసిపి మండల అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, వైసిపి జిల్లా కార్యదర్శి పోల ఈశ్వరనారాయణ మాట్లాడుతూ ఇటీవల టిడిపిలో చేరిన సర్పంచులు, పలువురు నాయకులు 2019ముందు టిడిపిలో ఉండి స్వార్థ ప్రయోజనాల కోసం అప్పట్లో వచ్చి ఇప్పుడు మళ్లీ సొంత గూటికి చేరారన్నారు. గత ఎన్నికల్లో 8వేలు మెజార్టీ రాగా, రానున్న ఎన్నికల్లో అంత కంటే ఎక్కువ మెజార్టీ రావడం ఖామన్నారు. విలేకరుల సమావేశంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

7న జిల్లాస్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - వీరఘట్టం

ఈనెల 7న జిల్లా స్థాయి చెకుముకి పోటీలను పార్వతీపురంలోని వేదాంత జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి గౌరినాయుడు, ఎస్ మహేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 21న జరిగిన మండల స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని వారు తెలిపారు.

తాగునీరు సక్రమంగా సరఫరా చేయండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మున్సిపల్ మేనేజర్‌ను కోరారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఇన్‌చార్జ్ మేనేజర్ డిబ్బా రూబేను ను టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, రాపాక అనంత తదితరులతో కలిసి తాగునీటి సమస్యపై ప్రస్తావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా సక్రమంగా జరిగేదని, నాలుగున్నరేళ్లలో పట్టణ ప్రజలకు సక్రమంగా తాగునీరు సరఫరా జరగడంలేదని, సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరము మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సమ్మెకు మద్దతు తెలిపారు.

పథకాలు అందించే ఘనత మాదే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కురుపాం

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని స్థానిక ఎమ్మెల్యే పి.పుష్ప శ్రీవాణి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎస్.అప్పారావు ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో బూటకపు హామీలతో ప్రజల ముందుకు రావడానికి చంద్రబాబు సిద్ధమవుతున్నారని, వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎవరైతే సుపరిపాలన అందిస్తున్నారో వారినే అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి పి.కిరణ్ కుమార్, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి.సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్‌నిషార్, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్, మండల కో కోప్షన్ సభ్యులు షేక్ జిలానీ, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ జి. సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, వైస్ఎంపిపిలు అన్నాజీరావు, రంగారావు, ఎంపిటిసిలు వి.బంగారునాయుడు, టివిఎస్ స్వామి యోజులు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచులు, పింఛనుదారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

వీరఘట్టం : పింఛన్ల పెంపుతో లబ్దిదారులకు మరింత సామాజిక భద్రత చేకూరిందని ఎమ్మెల్యే వి.కళావతి, ఎమ్మెల్సీ పి.విక్రాంత్ అన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పింఛనుదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగా పింఛన్లు మండలానికి 146 మంజూరు కాగా, ఇప్పటి వరకు అందిస్తున్న రెగ్యులర్ పింఛన్లు 9957 ఉన్నాయన్నారు.

నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

16వ రోజుకు చేరుకున్న ఎస్ఎస్ఎల సమ్మె

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 16వ రోజు గురువారం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో పెద్దఎత్తున ఉద్యోగులు హాజరై నిరసన తెలిపారు. తాము అధికారంలోకి వస్తే అన్ని పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టీపనట్టు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్న తమ డిమాండ్‌ను పరిశీలించి, హెచ్ఆర్ పాలసీ అమలు చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, ఎం.ఈశ్వరరావు, కాంతారావు, భానుప్రకాష్, బివి రమణ, భారతి తదితరులతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి - గరుగుబిల్లి

గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు మండలంలోని గొట్టివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బోనుచంద్రి నాయుడు అన్నారు. ఈ మేరకు గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి, భాస్కర రావు అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామసభలో సర్పంచ్ చంద్రినాయుడు మాట్లాడారు. అందరి ఆమోదంతో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేస్తామన్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయనున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామసచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి, బొంగువర లక్ష్మి, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిసి సదస్సుకు టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

విజయవాడలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బిసి సదస్సుకు జియమ్మవలస మండలం నుంచి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎంపిపి బొంగు సురేష్, క్లస్టర్ జోగి భుజింగరావు, నాయకులు యలకల రాంబాబు హాజరయ్యారు.

పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ యుగంధర్

పాంచాలిలో చురుగ్గా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పాచిపెంట

పంచాయతీ విధి విధానాల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పారిశుధ్య పనులు చేపట్టాల్సి ఉంది. ఈ మేరకు ప్రభుత్వం నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టి పెట్టుకొని కార్మికులతో గురువారం పారిశుధ్య పనులు చురుగ్గా చేపట్టారు. కాలువల్లో పూడికలు, రోడ్లపై చెత్తా చెదరాలు తీసి ట్రాక్టర్లో గ్రామ శివారులో డంప్ చేశారు. అనంతరం సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని గ్రామస్తులను కోరారు

గిరిజన గ్రామాల్లో పిఎం జన్మన్

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

కేంద్రప్రభుత్వం ఎస్టీ పివిటిజి తెగలకు రాబోయే కాలంలో అందించబోయే సంక్షేమ పథకాలను వివరించే పిఎం జన్మన్ కార్యక్రమం గురువారం పలు గిరిజన గ్రామాల్లో ఎంపిడిఒ అకిబ్ జావేద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని కృష్ణపల్లి పంచాయితీ రాధంపేట, బండిదొరవలస, పుట్టూరు పంచాయితీ తియ్యాలవలస, డోకిశిల పంచాయితీ డెప్పివలస, గోచెక్క పంచాయితీ కొసరివాని వలసలో ప్రత్యేక బృందాలు పర్యటించి పివిటీజి తెగలకు చెందిన గిరిజనులకు ఈ పథకంపై అవగాహన కల్పించారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త చందక దేశాలు గురు వారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంపు కార్యాలయంలో వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలకు ప్రజల్లో పూర్తి ఆదరణ ఉందని, అందుకు భవిష్యత్తు వైసిపిదేనని నమ్మి పలువురు తమ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫోర్‌లీడర్ మంత్రి రవికుమార్ ఉన్నారు.

గులి రాగి విధానాన్ని విస్తరించాలి

ప్రజాశక్తి -పాచిపెంట

రైతులకు రెండింతల ఆదాయాన్ని ఇచ్చే గులిరాగి విధానాన్ని విరివిగా తెలియజేసి ఈ విధానాన్ని విస్తరింప చేయాలని ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర సలహాదారు దేవుళ్ళు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రకతి వ్యవసాయ సిబ్బంది రీజినల్ స్థాయి శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ సరిగ్గా పండిస్తే ఖర్చులు పోనూ ఎకరాకు రూ.60 వేలకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తప్పనిసరిగా గులి రాగి పద్ధతిని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే తక్కువ నీటితో అధిక ఆదాయాన్ని ఇవ్వడమే కాకుండా పోషక సంక్షోభాన్ని నివారించే దిశగా చిరుధాన్యాలను ప్రోత్సహించాలని అన్నారు. రీజనల్ వ్యవసాయ అధికారి కె.ప్రకాష్ సమీక్షను నిర్వహిస్తూ క్యాడర్ తప్పనిసరిగా రైతులకు ప్రకృతి వ్యవసాయంతో రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయాన్ని సాలూరు డివిజన్ పరిధిలో విస్తరింప చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో విఎఎలతో కలిసి పనిచేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం రాజీలేని సూత్రాలను పాటించాలని తెలిపారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముఖరాజు మాట్లాడుతూ క్లస్టర్లను ఏర్పాటు చేసుకుంటూ గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను రైతు భరోసా కేంద్రాల స్థాయిలో రైతులకు తెలియజేయాలన్నారు. ముందుగా కేడర్ అంతా తమ సొంత క్షేత్రాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలని, వాటి ఫలితాలను రైతులకు తెలియజేయాలని కోరారు, తొౌలుత మాతుమూరు, గోగాడవలసలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ పంటల నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో రీజనల్ వ్యవసాయ అధికారి శ్యాంసుందర్, వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర సలహాదారు దేవుళ్లు

చోడిపంటను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర సలహాదారు దేవుళ్లు

కేదారిపురంలో గ్రామసభ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని కేదారిపురంలో సర్పంచ్ తాడంగి తులసమ్మ అధ్యక్షతన గ్రామసభ గురువారం నిర్వహించారు. ప్రధానంగా ఈ గ్రామ సభలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన పనులకు నిర్వహించిన సోషల్ ఆడిటింగ్ నివేదికను డిఆర్‌పి ద్వారా ప్రజలకు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కోసం ప్రజలు తెలియజేసిన వారి అవసరాలు గుర్తించి మరికొన్ని పనులను కొన్ని పనులు తీర్మానించారు.

ప్రయాణికులకు బహుమతులు

శృంగవరపుకోట: పట్టణంలోని ఆర్‌టిసి డిపో పరిధి లో పల్లెవెలుగు బస్సులలో జామి -విజయనగరం, తాటిపూడి విజయనగరం, కొట్యాడ విజయనగరం, గుమ్మకోట రూట్లలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్ ప్రవేశపెట్టినట్లు స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన బాలోత్సవం

ప్రజాశక్తి-విజయనగరం కోట

బాలోత్సవంలో భాగంగా స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, స్పెల్ బి క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. అనంతరం పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలో త్సవ నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, కలలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని మొట్ట మొదటిసారిగా విజయనగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆహ్వాన సంఘం గౌరవ సభ్యులు డోల మన్మధకుమార్, చైర్మన్ దవళ సర్వేశ్వర రావు, అధ్యక్షులు ఎస్ఎస్ఎస్ఎస్ రాజు బహుమతులు అందజేశారు.

నేరాలు ఘోరాలు

వంద లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కొమరాడ

వంద లీటర్ల నాటు సారాతో వ్యక్తిని అరెస్టు చేసినట్లు కొమరాడ ఎస్సై కె. నీలకంఠం తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నాటుసారాతో పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు విలేకరులకు తెలిపారు. నాటు సరదా తరలిస్తున్న వ్యక్తిని వాహన తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఒడిస్సాకు చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై 100 లీటర్ల నాటు సారా తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ మేరకు వ్యక్తిని అదుపులోకి తీసుకొని పట్టుకున్న సారాను సీజ్ చేసినట్లు తెలిపారు. నాటు సారా తరలింపునకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని లక్ష్మీపురంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న పూన్న రవి షాపులో దాడిచేసి 270మద్యం సీసాలు పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.రాజేష్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు జరిపి అదుపులోకి తీసుకున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసరావు, సంపత్ తదితరుల పాల్గొన్నారు.